# డా॥ జయంతి సత్యనారాయణమూర్తికి జయము! జయము!

సాటి ప్రాణి కష్టాలలో నున్నప్పుడు స్పందించే హృదయమే హృద యం! ఇటీవల చెన్నయ్ నగరంలో నిర్మాణంలో ఉన్న 11 అంతస్థుల భవనం కూలి, ఎందరెందరో విగతజీవులయ్యారు; మరెందరో గాయాల వాతపడ్డారు. వీరందరూ కాయ కష్టములు పడేవారే! పలుమంది ఆంధ్రప్రాంతాములకు చెందినవారు. వీరందర్నీ దగ్గరున్న రామచంద్రా మెడికల్ యూనివర్శిటీకి చెందిన ఆసుపత్రిలోకి చేరారు. ఈ వార్త విన్న ఆంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెళ్లి పరామర్శించినపుడు ఆ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్, ప్రముఖ కార్డియాలజిస్టు అయిన డా॥ జె.ఎస్.ఎన్. మూర్తి ఆసుపత్రివార్డుల్లోని క్షతగాత్రులపట్ల ఆందోళన చెందవలదని, వారిని కంటికి రెప్పలా చూచుకుంటామని చెప్పినపుడు 'ప్రముఖాంధ్ర' హృదయం డా॥ మూర్తిని అభినందించకుండా ఉండలేకపోతున్నది. చంద్రబాబుతో పాటు డా॥ మూర్తి క్షతగాత్రులందర్నీ పలుకరించి తమ సహాయం సంపూర్ణంగా ఉంటుందన్నారు. ఇది డాక్టర్ కోట్నీస్ భరత పుట్టినగడ్డ. ప్రాణరక్షక పెన్సిలిన్ కనిపెట్టిన సుబ్బారావు తిరుగాడిన తెలుగుల వెలుగుపుట్టిల్లు.



అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణాల్ని 56 రోజులు కాపాడిన డా॥ కస్తూరి నారాయణమూర్తి నడయాడిన చెన్నయ్ – ఇంకా లోతులకు వెళ్తా లంటే ఆచంట లక్ష్మీపతి, ప్రవర్ధమానంలో డా॥ సి.ఎం.కె.రెడ్డి, డబ్బుకు దాసోహం కాని ప్రాణ రక్షకులు.

అలాంటి కోవలో కోవాబిళ్ళ డా॥ జయంతి సత్యనారాయణమూర్తికి జయము. జయము అంటున్నాం.

# చాలా భాషలు తెలియడం మెదడుకు మేలు

తల్లిదండ్రులూ, పిల్లల్ను కనీసం రెండు మూడు భాషలు నేర్చుకొనేటట్లు ప్రోత్సహించండి. వారి మానసికి ఆరోగ్యానికి భవిష్యత్తుకు చాలా ఉపయోగకరంగా వుంటుందని టెల్ అవీవ్ విశ్వవిద్యాలయంలో, అంతర్జాతీయ పరిశోధకుల బృందం, ఈ విషయాన్ని అధ్యయనం చేసి ఎక్కువ భాషలు తెలియడం, వృద్ధాప్య లక్షణాల నుండి కూడా రక్షిస్తుందని వారి అధ్యయనంలో నిర్ధారించారు. పరిశోధకుల ఉద్దేశ్యంలో ఎక్కువ భాషలు మాట్లాడగలిగినవారు, వృద్ధాప్యంలో స్పష్టమైన ఆలోచనలు కలిగివుంటాడు. ఒకే భాష మాట్లాడగలిగిన వారికంటే, అనేక భాషలు మాట్లాడగలిగే వారిలో మానసిక శక్తి అధికంగా వుంటుందని పరిశోధకుల అభిప్రాయం.

భాషలు మెదడులోని కణాల మధ్య కొత్త లింకులు (పొత్తులు) ఏర్పరుస్తాయని వారి అభిప్రాయం. దీనివల్ల మేధా శక్తి పెరుగుతుంది. ఈ పరిశోధనలు బృందానికి నాయకుడైన డా. గిటిల్‌కావే అన్నాడు: 'మానసిక వృద్ధాప్య లోపాలను, తప్పించుకోడానికి కచ్చితమైన సూత్రాలేవీ లేవు. అయితే రెండు, లేక మూడు భాషలు ఉపయోగించుటవల్ల మంచి జీవితాన్ని కొనసాగించడం సాధ్యం.

1989లో, 75, 95 సంవత్సరాల మధ్య వయసుగల వారిపై చేసిన సర్వే ఆధారంగా పరిశోధకులు ఈ నిర్ణయాలు చేసారు. ప్రతివ్యక్తికి ఎన్ని భాషలు వస్తాయి.



వారి మాతృభాషతో, ఏ భాష బాగా మాట్లాడగలరో అడిగి తెలుసుకున్నారు. రెండు మూడు భాషలు, అనేక భాషలు మాట్లాడగలవారి మధ్యగల తేడాలను పోల్చి చూశారు. ఎక్కువ భాషలు మాట్లాడ గలిగినవారికి గ్రాహ్యశక్తి ఎక్కువగా వుంటుందని కనుగొన్నారు. గ్రాహ్యశక్తి విషయానికొస్తే ఒక వ్యక్తి విధానస్థాయి మానసిక శక్తిపై ప్రభావం చూపుతుంది. అయితే ఆ విధాన స్థాయితో సంబంధం లేకుండా అనేక భాషలు మాట్లాడగలిగినవారికి మానసికశక్తి అధికంగా వుంటుందని తెలిసింది. విద్యావిహీనులు పరిజ్ఞాన శక్తికి, పెక్కు భాషలు తెలియడానికీ నిజమైన సంబంధం వుందని కనుగొన్నామని డా. కావే చెప్పారు. 'మనస్తత్వశాస్త్రం – వృద్ధాప్యం' అనే పత్రికలో ఈ పరిశోధనా ఫలితాలు ప్రచురింపబడినాయి.

---

(7వ పేజీ తరువాయి) తోడ్పడ్డారు. మాకొంత మానసికి స్థిమితత్వం కలిగింది. వారలా సహకరించకపోతే మా చదువు అర్థంతరంగా ముగిసిపోయేది. పైడిగ్రీ చదవడం కోసం రెసిడెన్సీ కాలేజీలో చేరడం మంచిదని వారే దరఖాస్తు ఫారములు తెప్పించారు. కర్నూలులోని సిల్వర్ జూబ్లీ రెసిడెన్సీ కాలేజీలో బి.ఏ. సీటు వచ్చింది. సాతారంగారు నాతో కర్నూలు వచ్చి కాలేజీలోనూ, హాస్టలులోనూ చేర్పించే వెళ్ళారు. అలా వారు చేర్పించి వెళ్లిపోతుంటే నా కన్నీళ్లు నిలువెల్లా ప్రవహించాయ్. నేనెవరు, వారెవరు– నా కోసం ఇంత శ్రమపడడం ఎందుకు? కర్కశుడైన సుబ్బారెడ్డి వంటి ఉపాధ్యాయు లున్న యీ కాలంలో సీతారాం, వేంకటేశ్వరరావు గార్లాంటి ఉపాధ్యాయులుండడం వల్లనే సమాజంలో సత్యం, ధర్మం నిలిచి వున్నది. నెత్తిన మొట్టినవారున్న యీ లోకంలో– జీవితంలో అమృతం నింపినవారున్నారు. హాలాహలమూ త్రాగాను, అమృతమూ ఆస్వాదించాను.

**అంతటితో నా గాయాలు మానలేదు.** ఎం.ఏ. చరిత్ర చదవడానికోసం హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీకి దరఖాస్తు చేసుకోగా సీటువచ్చింది. డిగ్రీవరకూ తెలుగు మాధ్యమంగా చదవడంతో ఆంగ్లం కష్టంగా ఉండేది. దానికితోడు మేము పాత దుస్తులు వేసుకోవడం. స్లిప్పర్లు తొడుక్కుని తిరగడం, మా భాష, మా వాలకం చూచి గేళిచేసేవారు. ఎంతపట్టించుకోకుండా ఉందామన్నప్పటికినీ – తట్టుకోలేక మా ఆరుగురు ట్రైబల్ విద్యార్థుల్లోని ముగ్గురు కాలేజీ విడిచిపెట్టి వెళ్లిపోయారు. మెల్లమెల్లగా ఎస్‌సి, ఎస్‌టీ వాళ్ళొక గ్రూపుగా, అగ్రకులాలవారొక గ్రూపుగా విడిపోయారు. కులాల ప్రాతిపదికగా స్నేహాలు ఏర్పడటం బాధాకరంగా ఉండేది. ఆంధ్రా ప్రాంతం నుంచీ వచ్చిన సుధాకర్, నాగభూషణం అనే దళిత విద్యార్థులు పి.జి.లో చేరితే వారిని కూడా అపహాస్యం చేస్తూ, అవమానించడంతో వారు తిరగబడ్డారు. ఆ తిరగబడడం భౌతికదాడికి దారితీసింది. తరువాత దళిత విద్యార్థులంతా ఒకటి అయ్యారు. అంతవరకూ మార్క్సిజంతో ఉన్న నేను అంబేద్కరిజంలోకి మారాను. సమాజంలో ఉన్నవి వర్గసమస్యలు కావు, కుల సమస్యలన్న భావన నాలో బలపడింది. పర్యవసానంగా కాలేజీలో అంబేద్కర్ అసోసియేషన్ ఊపిరిపోసుకున్నది. దాని సంస్థాపక సభ్యుల్లో నేనూ ఒకణ్ణే.

ఎం.ఏ. కాగానే ఎంఫిల్‌లో చేరాను. థీసిస్ సమర్పించకముందే ఉస్మానియా యూనివర్శిటీలో నాకు అసిస్టెంటు ప్రొఫెసర్ ఉద్యోగం వచ్చింది. దసరా సెలవులకు మావూరు వెళ్ళాను. ఈ శుభవార్త చెబుదామని నాశ్రేయస్సు కోరిన ప్రభాకరరెడ్డి యింటికి వెళ్లాను. అతడు మంచమ్మీదనే కూర్చుని ఉన్నాడు. వాళ్ల అమ్మానాన్నా అక్కడే ఉన్నారు. ఈ కబురు చెబుతూ ఇరవై నిముషాలు మాట్లాడాను. అతడు కూర్చోమని కూడా అనలేదు. ఉండలేక తిరిగి వచ్చేసాను. ఎందుకిలా చేసాడా– అని ఆ రాత్రంతా నిదురపోలేదు. ఉద్యోగం వచ్చిందన్న సంతోషం లేకుండా పోయింది. నాకు ఏమీ చదువుకోని మా నాన్న పట్ల వ్యవహరించిన తీరుకు, చదువుకుని ఒకస్థాయికి వచ్చిన నా పట్ల వ్యవహరించిన తీరుకు పెద్ద తేడా లేదనిపించింది. సమాజంలో ఉన్నది కులసమస్యే అని అంతకుముందే ఏర్పడిన భావన ఆ సంఘటనతో మరింత బలపడింది. క్లాసు లేదు. కులమే ఉంది. అనే భావన నాలో పాదుకుపోవడానికి ఈ అనుభవం దోహదం చేసింది. అయినా దేశాభిమానం సీతారాం వంటి సహృదయుల పట్ల కల అభిమానం పోలేదు.

# పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతి పరిసరంలో ఇస్లామిక్ విశ్వవిద్యాలయం! ఔచిత్యమా?

–డా॥ త్రిపురనేని హనుమాన్ చౌదరి, హైదరాబాద్

ముస్లింలకు మక్కా, మదీనా, క్రైస్తవులకు వాటికన్ నగరం ఎలా పవిత్రమైనవో సనాతన ధర్మపరులకు తిరుమల తిరుపతి అంతటి పవిత్రమైనవి. ఆ నగరాలలలో ఒక అంతర్జాతీయ హిందూ విశ్వవిద్యాలయాన్ని, సంస్కృత పాఠశాలను స్థాపించడానికి ఆ ప్రజలు, ఆ ప్రభుత్వాలు అంగీకరిస్తాయా? అంగీకరించడం అసంభవం. 2004 సంవత్సరంలో గ్రీస్ రాజధాని ఏథెన్స్‌లో ఒలింపిక్ క్రీడలు జరిగాయి. సౌదీ అరేబియా, ఆ దేశపు క్రీడాకారులు ఒలింపిక్స్ పాల్గొంటానికి, ఏథెన్స్ విమానాశ్రయంలో దిగి, అక్కడ ప్రార్థనలు చేసుకోడానికి ఒక మసీదు కట్టుకోనివ్వమని గ్రీస్ ప్రభుత్వాన్ని ఇస్లాము క్రీడాకారులు కోరారు. మా దేశం క్రైస్తవ దేశం. మా అంతర్జాతీయ విమానాశ్రయంలో మసీదు ఉంటే, మా దేశం ముస్లిం దేశమనే అభిప్రాయం కలుగుతుంది. మసీదు కట్టడానికి అనుమతినివ్వమని గ్రీస్ దేశం ఖరారుగా చెప్పింది. సౌదీ అరేబియా మిన్నకుండి పోయింది.

తిరుమల – తిరుపతి క్షేత్రాన్ని కలియుగ వైకుంఠంగా కోట్లాది హిందువులు భావిస్తారు. ప్రతిదినం వేలాదిమంది భక్తులు, తిరుమల తిరుపతి పరిసర ప్రాంతాల్లోని దేవాలయాలను దర్శిస్తారు. ఈ దేవాలయాలకూ, భక్తబృందాలకూ జిహాదీ ఉగ్రవాదుల నుండి ముప్పు ఉందని, భారతగూఢచార సంస్థ (ఐ.బి.) పదే పదే హెచ్చరికలు చేస్తోంది. కొన్ని వారాల క్రితం, తిరుపతి నుండి 30 కిలోమీటర్ల దూరంలోని పుత్తూరులో ఒక ముస్లిం గృహంలో, కొన్ని గంటల ప్రయత్నం తర్వాత మన, తమిళనాడు పోలీసులు ఇద్దరు ఇస్లాము ఉగ్రవాదుల్ని పట్టుకున్నారు. ఇస్లాం ఉగ్రవాదుల వ్యూహాలూ వాస్తవాలని తెలుస్తోంది.

అర్థంతరంగా కోటీశ్వరురాలయిన ఒక ముస్లింవనిత నౌహీరాషేక్, గల్ఫ్ దేశాల్లో వ్యాపారం చేస్తూ, తిరుపతిలోని ఒక చిన్న ఇంట్లో ముస్లిం బాలికలకై, ఒక ఇస్లామిక్ పాఠశాల, మద్రస్సాను నడుపుతోంది. నడమంత్రపు సిరితో, తిరుపతి వద్ద ఒక అంతర్జాతీయ ఇస్లామిక్ విద్యాసంస్థనూ, ముస్లిం స్త్రీలకై, ఒక అరబిక్ భాషా కళాశాలనూ స్థాపించడానికి చంద్రగిరి దగ్గర, తొండవాడ గ్రామంలో, ఒక బహుళ అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్న సమాచారం దాంతోపాటు ఒక మసీదు కూడా. ఈ భవనం ఇచ్చిన అనుమతిని ఉల్లఘించి కట్టబడుతోంది. స్థలం స్థానికుల కథనం ప్రకారం తిమ్మప్ప దేవాలయానిది. ఆక్రమణదారులనుండి, సృష్టించిన రికార్డులతో స్థల సేకరణ జరిగింది. తిమ్మప్ప దేవాలయాన్ని మైసూరు పాలకుడు హైదర్‌అలీ సైనికులు శతాబ్దాల పూర్వం కూల్చేశారు. గోపురం మాత్రం, అవశేషంగా ఇప్పటికీ ఉంది. గ్రామస్తులూ, భక్తులూ దేవాలయ పునర్నిర్మాణాన్ని కాంక్షిస్తున్నారు. తిమ్మప్ప దేవాలయావశేషం, ఇస్లామీయులు నిర్మిస్తున్న భవనం స్వర్ణముఖి నదిని ఆనుకొని యున్న ప్రదేశంలో ఉన్నాయ్. నియమాల ప్రకారం స్వర్ణముఖినంటియున్న క్షేత్రంలో కొన్ని వందల మీటర్ల వరకూ, కొత్త భవనాల నిర్మాణం జరుగకూడదు. ఈ ఇస్లామీయులు చేస్తున్న భవన నిర్మాణం, ఈ నియమాన్ని కూడా ఉల్లంఘిస్తోంది.

నియమాల ఉల్లంఘనయేగాక మరో సున్నితమైన విషయం ఉంది. అసలు తిరుమల – తిరుపతి పరిసరాల్లో ఇస్లామిక్ భవనం. అదికూడా ముస్లింల అంతర్జాతీయ ప్రయోజనాల కోసం ఎందుకు కడుతున్నారు? ఈ ప్రాంతంలో ముస్లిం జనాబా అతి స్వల్పం. ముస్లింలు అధికసంఖ్యలో ఉన్న హైదరాబాద్‌లో గాక, తిరుపతి దగ్గర ఈ భవన నిర్మాణం ఇస్లామిక్ సంస్థలు ఎందుకు చేస్తున్నాయి? ఈ హీరా అనే సంస్థ వెబ్‌సైట్ (అంతర్జాలం)లో వెంకటేశ్వరుని బొమ్మ, తిరుమల దేవాలయాలు చూపబడుతున్నాయ్. ఈ సందేశం ఎవరికి? ఎందుకు? ప్రపంచంలో యున్న ముస్లింలకు, విరాళాలకై సందేశమా ఏమి? "ముస్లిం సోదరులారా! ఏ దేవుణ్ణీ, ఏ క్షేత్రాన్ని హిందువులు (కాఫిర్లు) పవిత్రతో, భక్తితో చూస్తారో, అచ్చటే మసీదు, ఇస్లామిక్, అరబిక్ సంస్థలను స్థాపిస్తున్నాం ఇవి మనశక్తికి, ఆధిక్యతకు, కాఫిర్లనిస్సహాయతకు చిహ్నాలుగా ఉంటాయ్. కనుక మన మతాధిక్యాన్ని చాటే, సంస్థలకు విరాళాలివ్వండి" అని ఈ వెబ్‌సైట్ ప్రబోధిస్తోంది. అలనాడు (1527లో) విదేశీ దండయాత్రికుడు, బాబర్ యొక్క సైన్యాధిపతి మీర్ బకి, అయోధ్యలో ఎంతమంది ముస్లింలున్నారో, అనే విషయంతో సంబంధం లేకుండా, మరెక్కడా చోటులేదన్నట్లుగా, అసంఖ్యాక హిందువులు తమ ఆరాధ్యదైవం రాముడు పుట్టిన స్థలమిది అని, సహస్రాబ్దాలుగా విశ్వసిస్తున్న స్థలంలోని దేవాలయాన్ని కూల్చి, మసీదు కట్టాడు.

అక్కడ ఒక దేవాలయం ఉండేదని, దాన్ని కూల్చి, ఆ స్థలంలోనే, దేవాలయరాళ్ళను, ద్వారభాగాలను ఉపయోగించి మరీ మసీదు కట్టారని, అలహాబాద్ హైకోర్టు ఇటీవలనే (2010 సంవత్సరం) భారత ప్రభుత్వపు, పురావస్తు విభాగం సమర్పించిన నివేదిక ఆధారంగా తీర్పునిచ్చింది.

ఈ మసీదు కట్టడం ప్రయోజనం? "ఓ హిందువులారా! మీరు నిస్సహాయులు, శక్తిలేని లజ్జా విహీనులు, మా ఆధిక్యాన్ని, మీన్యూనతనూ తెలిపేది ఈ మసీదు" అనే నిరంతర సందేశాత్మకం ఆ బాబర్ మసీదు.

ఇస్లామీయులు స్థాపించేవి అంతర్జాతీయ సంస్థలు, ఆగర్భశత్రువైన పాకిస్తాన్ నుండి, తాలీబాన్ల నిలయమైన ఆఫ్ఘనిస్తాన్ నుండీ పరిశోధకుల, పఠకుల ముసుగులో జిహాద్ ఉగ్రవాదులకీ సంస్థలూ, భవనం ఆశ్రయమవుతాయి. మసీదులో ప్రార్థనలు జరుగుతున్నయ్. సుదూరం వరకూ గుడిగంటలు వాయిద్యాలూ ధ్వనించరాదు అని శాసింపబడుతుంది. ఇన్ని అరిష్టాల దృష్ట్యా ఇస్లామీ అంతర్జాతీయ సంస్థలు, హిందువుల పవిత్రక్షేత్రంలో స్థాపించకూడదు. ముస్లింలు బహుస్వల్ప సంఖ్యలోయున్న, హిందూ పవిత్రక్షేత్రమనే పరిసరంలో, ఈ భవనం, సంస్థలూ దురుద్దేశంతో వెలుస్తున్నాయ్. హైదరాబాద్‌లోనో, అలీఘర్‌లోనో మాలప్పురం (కేరళ)లోనో ఈ సంస్థలుండవచ్చు గదా! సనాతన ధర్మం సర్వులనూ ఆదరించుచున్నది. నిబంధనోల్లంఘనతో కట్టిన అంతస్తులను కూల్చివేయమని చిత్తూరు జిల్లా కలెక్టర్, గ్రామపంచాయతీని ఆజ్ఞాపించారు. "తిరుపతిలో ఎన్నో నిబంధనోల్లంఘన భవనాలున్నాయ్. వాటిని కూలిస్తేనే, మా భవనాన్ని కూల్చనిస్తాం. లేకపోతే కూల్చనీయమ"ని వారంటున్నారు. ఇది దురహంకారం. నియమోల్లంఘన ఒక్కటే నేరం కాదు. హిందువుల మనోభావాన్ని వెక్కిరించడమే! పుణ్యక్షేత్రంలో, ప్రభుత్వ నియమాలను ధిక్కరించి కట్టబడ్డ భవనాలు, హిందువులను అవమానపరిచే నవీన బాబ్రీ మసీదు, విదేశీ ఉగ్రవాదులకాశ్రయం కల్పింపగల ఇస్లామిక్ అరబిక్ సంస్థలూ, తిరుమల – తిరుపతి పుణ్యక్షేత్రంలో ఉండరాదు. ప్రభుత్వమూ ఈ దురహంకార, విద్రోహ పోషక ప్రణాళికలకు స్వస్తిచెప్పాలి. రాకుండా ఉంచాలి. సకాలంలో ప్రభుత్వాంగం తగు చర్యలు చేపట్టాలి. అలా చేయించేందుకు ప్రజలూ ప్రయత్నించాలి.

*If you want Comfortable Stay - Stay at*

badam group

**BADAM BALAKRISHNA HOTEL**

6-1-1081, Lakdi-ka-pool, Hyderabad - 500 004.
Grams : HOTELKRISH
Phone : 23231652, 23231653, 23231654, 66784151, 66784153
Fax : 040 66663114

# డా॥ ఏ.వి.యస్. రాజు - తులసీదళాలు



నాగార్జున కన్‌స్ట్రక్షన్సు స్థాపక చైర్మన్ శ్రీ ఏ.వి.యస్. రాజుగారు. వారు నాకు చిరపరిచితులే. భగవాన్ సత్యసాయిపై ఎన్నో కవితలు వ్రాసి, వాటిని రాగిరేకులపై చిత్రీకరించి బాబా వారికే సమర్పించారు. సత్యసాయీశునితో సన్నిహితంగా సాహిత్యపరంగా అభిమానించబడిన శ్రీ ఏ.వి.యస్.రాజు కర్షక వంశంలో పుట్టిన సాహిత్య సేద్యకుడు. నిర్మాణరంగ పారిశ్రామికుడు. **- గోటేటి**

ఆధునిక కాలంలో ఎంతోమంది కవులు, రచయితలు తమ ఆలోచనల్ని రచనల ద్వారా మానవాళికి అందిస్తున్నారు. అలా తమ రచనల ద్వారా మానవులకు సందేశమిస్తున్న కవులలో ఎ.వి.యస్ రాజు గారొకరు. రాజుగారు పెద్దగా చదువుకోలేదు. కానీ అపారమైన పాండిత్యాన్ని ప్రదర్శించగల నేర్పు వారికి జన్మతః అబ్బింది. ఎలాంటి డిగ్రీలు లేని పాండిత్యంతో నాడు మల్లంపల్లి సోమశేఖర శర్మ ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఉపకులపతి పదవినలంకరించి ఎంతో మంది ప్రశంసలు అందుకున్నారు. నేటికాలంలో ఎ.వి.యస్‌గారు కూడా అలాగే. అప్పటికప్పుడు ఆశువుగా కవితలు రాస్తూ, నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీకి అధినేతగా కార్యభారాన్ని నిర్వహిస్తూ 'నిర్మాణ రంగంలో పారిశ్రామిక రారాజుగా సాహిత్య ఱేడుగా పలువురి ప్రశంసలు పొందుతూ జీవితాన్ని ఆనందమయం చేసుకున్నారు. అలాంటి మహామహుని కలం నుండి జాలువారిన కవితల సమాహారమే "తులసిదళాలు". ఈ తులసిదళాలు కావ్యంలోకి వెళ్లే ముందు ఆయన గురించి యింకొన్ని విషయాలు ప్రస్తావించుకుందాం!

డా॥ ఎ.వి.యస్.రాజు పూర్తిపేరు అల్లూరి వేంకట సత్యనారాయణరాజు. తూర్పుగోదావరి జిల్లా అంతర్వేదిపాలెంలో 1937 సం॥ ఏప్రిల్ 18వ తారీఖున నారాయణరాజు, వెంకాయమ్మ దంపతులకు అష్టమసంతానంగా జన్మించారు. వసుదేవుని అష్టమ సంతానమైన శ్రీకృష్ణుడిలానే తమ వంశకీర్తిని నలుమూలలా వ్యాపింపజేశారు. ఎ.వి.యస్. రాజుగారు పదవతరగతి చదివే సమయంలో తండ్రి అనారోగ్యంతో మంచానపడ్డారు. రాజుగారికి తండ్రికి సేవ చేయాలా? పాఠశాలకు వెళ్ళి చదువుకోవాలా? అన్న సమస్య ఎదురైంది. రాజ్యాన్ని పరిపాలించడమా? అడవులకు వెళ్ళడమా? అని పితృవాక్యపాలనయే ప్రధానమనుకొని, రాముడు అడవులకు వెళ్ళాడు. తండ్రికి ఇచ్చిన మాటను నెరవేర్చిన కొడుకుగా, మానవులకు ఆదర్శమూర్తిగా నిలిచిన ఆ శ్రీరామచంద్రున్ని నేటికీ కొలుస్తున్నాం. అలాగే త్యాగరాజస్వామివారికి కూడా నిధి కావాలా, రాముని సన్నిధి కావాలా అనే సమస్య ఎదురైనప్పుడు రాముని సన్నిధియే కావాలనుకున్నాడు. రాముని సన్నిధియే ఆయనకు పెన్నిధి అయింది. ఆ విధంగా ఎ.వి.యస్ రాజుగారు తండ్రికి సేవ చేయడమే ముఖ్యమనుకున్నారు. **తండ్రి తుది శ్వాస విడిచేవరకు ఆయన దగ్గరుండి సపర్యలు చేశారు. అందుకే ఆయన ఈనాడు ఎంతో ఉన్నత స్థాయికి ఎదగగలిగారు. నేటి యువతరానికి ఆయన ఇచ్చే సందేశం ఏమంటే ఎవరైతే వారి వారి తల్లిదండ్రులకు సేవచేస్తారో వారు తప్పక ఉన్నత స్థితిని పొందగలరని విశ్వసిస్తుంటారు.**

ఎ.వి.యస్.రాజు రచనలు వరుసగా శ్రీరామరసామృతం, శ్రీ సాయి సుధా మాధురి, పోతన, గంగ, హిమాలయం, తులసిదళాలు మొదలైనవి. ఇవేగాక మరికొన్ని ముద్రణ దశలో ఉన్నాయి. తులసిదళాలు కావ్యంలో 558 కవితలు ఉన్నాయి. ఈ కవితలలో కొన్ని వ్యక్తులపైన, వ్యవస్థలపైన, ప్రకృతి, సంస్కృతి, దేవుళ్ళపై మరికొన్ని ప్రదేశాలపై రాసినవి. ఈ తులసిదళాలు కృతిని శ్రీమత్ ఉపనిషత్ సిద్ధాంత ఆచార్య పీఠాధిపతులు మరియు సంస్థాపకులు అయిన శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీరంగరామానుజ జీయర్ స్వామివారికి అంకితం ఇచ్చారు. ఈ కావ్యంలోని కవితల వైశిష్ట్యాన్ని గురించి కొంత తెలుసుకుందాం! ఎ.వి.యస్ రాజుగారు 'జై జన్మభూమి' కవితను 1997 జనవరిలో రాశారు. ఆ కవితలో

**"జన్మభూమి యనగా నేమిరా! జనుడా!**
**వట్టి జన్మించినట్టి భూమియనియే కాదురా**
**జన్మనిచ్చిన ఆ భూమికి ఎంతో ఒకింత**
**సాయపడుట యన్నదే అర్థమురా!**
**లేనియెడ నీ జన్మవ్యర్థమురా! అనర్థమురా** – 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి అనే రాముని సందేశమిందు ప్రతిధ్వనిస్తుంది. ఈ కవితలో ఎ.వి.యస్. రాజు జన్మభూమికి సాయపడమని తెలియజేశారు. ఆనాడు మహాభారతంలో బకాసురుడు రోజుకో మనిషిని, బండెడు అన్నాన్ని, రెండు ఎద్దులను ఆహారంగా తీసుకున్నా జనం ఆ ఊరిని విడిచివెళ్ళలేదు. అదే వారికి జన్మభూమిపై ఉండే మమకారం అలాంటిది. కాబట్టి నీకు చేతనైన సాయం చేసి జన్మభూమి రుణం తీర్చుకోమని తెలియజేస్తున్నారు.

'మనిషి – మంట' అను కవితలో రాజుగారు

**"మంటలు, మంటలు, మంటలు**
**కాలే కడుపుమంటలు, కనలేని హృదయపు మంట**
**పచ్చగా ఉన్నవాణ్ణి చూస్తే పొరుగువానికి మంటలు**
**పెరుగున్నవాణ్ణి చూస్తే మజ్జిగున్నవానికి మంటలు**
**స్థితి పరులను చూస్తే స్థిమితముండని మంట తోటివారికి అదే కడుపుమంట**
**ఎన్నాళ్ళకు తీరునంట ఈ మంట అది తీరునా! ఎన్నటికైనా! అంట!**

మానవుని హృదయమంతా స్వార్థంతోనూ, అసూయ ద్వేషాలతోనూ నిండి ఉంటుందని కవి చెబుతున్నాడు. మానవులు ఒకరిని చూస్తే మరొకరికి పడదని, ఒకరు బాగుంటే మరొకరికి నచ్చదని అలాంటి అసూయా ద్వేషాలను విడనాడి అందరూ ఐకమత్యంగా ఉండాలని జీవితాన్ని సుఖసంతోషాలతో గడపాలని యీ కవిరాజు కోరుకుంటున్నాడు. 'మంచి' అనే కవితలో రాజుగారు ఇలా అంటారు...

**"మంచి నీలో ఉండాలన్న మంచిగా శ్రమించు**
**మంచికాదని మించితే నిన్నది ముంచు!**
**మంచిగా మంచి ఉంచితే నిన్నది మన్నించు**
**మంచిని పెంచి చెడును పెకలించు–**
**మంచిని పెంచి పదుగురికది పంచు–**
**మంచిని కంచికి పోనీక నీలోనే ఉంచు!**

మనిషన్న ప్రతివాడూ మంచిని అలవరచుకోవాలి. మంచిని అలవరచుకున్నట్లయితే ఆ మంచియే ఎంతో మంది మంచి స్నేహితులను ఏర్పరుస్తుంది. మంచిని కాదని చెడును ఆచరిస్తే అదే నీ వినాశనానికి కారణమవుతుందని అంటున్నారు. కాబట్టి మంచిని పెంచి అది పదిమందికి పంచమంటున్నారు కవి. పైకవితలో ఆది అంత్యప్రాసలున్నాయి. ప్రతి పాదం మొదట 'మ' అక్షరంతో ప్రారంభమై చివర 'చు' అను వర్ణంతో అంత్యమవడం ఇందలి విశేషం. 'వర్షం' అనే కవితలో:

**'వర్షం వచ్చింది అది తెచ్చింది అందరికి హర్షం**
**వర్షం కురిస్తే నేలకు హర్షం!**
**ఓ వర్షమా! నీవు రాకుంటే మొలవదు విత్తు**
**అది కాదా! మా అందరకు విపత్తు!**
**నీవు వర్షిస్తే మేం హర్షిస్తాం లేకున్న**
**మా కన్నులు నీ కన్నుల ముందే వర్షిస్తాయ్!**

**(తరువాయి 11వ పేజీలో)**



# వేంకటేశు నుతింతు వేడ్కమీర! వేయి వేల్పుల రూపము వాడు! వేవేల చింతించవేల సప్తగిరి ధాముడు వాడె! కలియుగ సార్వభౌముడు వాడె!

అన్నమయ్యకు తోడు, వేయిన్నొక్క గొంతులు స్తుతించారు. స్తోత్రములు చేస్తున్నారు. అట్టివారి యందు **దరిశి లక్ష్మీవేంకటేశ్వర వరప్రసాదరావు** పంతులొకండని గ్రహించి, సంగ్రహించి వివరిస్తున్నాను.

ఈ ఆగస్టు 14కు 67 సంవత్సరములు నింపుకుంటున్న గానగళా సంపన్నుడు, దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడానికి ఓ వారం రోజులు క్రితమే తల్లిగర్భము చీల్చుకుని దరిశి గ్రామంలోని ధరణిపై బడ్డాడు. ఆయన తల్లీతండ్రీ సుభద్రార్జునులేమో! వేణుగాన ప్రియుని సంగీతంపై అభిరుచి పెంచుకుని లక్ష్మీ వేంకటేశ్వర వరప్రసాదుణ్ణి సంగీతం పట్ల అభిరుచి అధ్యయనం అవగాహన కలిగే అపురూపమూర్తిగా పెంచారు. పుట్టగానే వసకొమ్ము రసం పోసినట్లు సంగీతములో స|రి|గ|మ|ప|ద|ని|స మెట్లలోని ఆరోహణ, అవరోహ క్రమముల నూరింపచేసారు. పద్యాలాపనలోని హృద్యమదే! తెలుగువారికి గల అపురూప సంపత్తి పద్యమే.

తెలుగుభాష ప్రారంభం పద్యముతోనే పుట్టింది. శ్రీవాణీ గిరిజాశ్చ– అన్న నన్నయ్యగారి పద్య పలుకుల కులుకు దరిశ లక్ష్మీవేంకటేశ్వర వరప్రసాదరావు పేరుకు హృద్యంగా ఉంది. ఆయన ఫోను చేయడం కూడా పద్యంతోనే ప్రారంభిస్తారు. అలా పద్యనాటకరంగ ప్రముఖులు అబ్బూరి వారు, అద్దంకివారూ స్ఫురణకు వస్తారు. ఒక్కొక్క పదము విడమరచి ఆలపిస్తున్నపుడు బందా కనక లింగేశ్వరరావు గుర్తుకు వస్తారు. దర్పంగా పాడినపుడు మాధవపెద్ది వేంకట్రామయ్యగారు గుర్తుకు వస్తారు.



దరిశి ప్రసాదరావు

వీరు ఆలపించిన **సప్తగిరిధామ – కలియుగ సార్వభౌమ** శబ్దముద్రికను నాకు పంపి కొన్ని నెలలు నిండినవి. ఈ శబ్దముద్రిక రచన రాళ్ళబండి కవితా ప్రసాద్‌గారు నెఱపగా దరిశి లక్ష్మీ వేంకటేశ్వర వరప్రసాదరావు గారే స్వరకల్పన చేసి ఆలపించారు. వారి సతీరమణి శ్రీలక్ష్మీదేవి శబ్దముద్రికను సమర్పించారు. మరొక విశేషము నాకు ఆరాధ్యుడైన ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గారి సభలో ప్రార్థనా గీతం పాడి, వారి ఆశీస్సులు ఆయన తీసుకోవడమే గొప్ప విశేషం.



దరిశి శ్రీలక్ష్మీదేవి

దరిశి ప్రసాదరావు పంతులుకు పద్యనాటక రంగంతో చక్కని అనుబంధం ఉంది. శ్రీరామ, శ్రీకృష్ణ, అర్జున, విశ్వామిత్ర పాత్రధారణా పూర్వకంగా పేర్గాంచింది. నాటకాలరాయుడు, మల్లెమనసులు తెలుగు చిత్రములు, కన్నడ చిత్రములలో నటించి వెండితెర నటులుగా దీప్తిచెందారనీ, వరప్రసాదరావు షష్ట్యబ్దుత్సవ సందర్భంలో వంద పద్యములను దంతముల నంటకుండా ఆలపించి పలువుర్ని ఆనందాబ్ధిలో మునకలు వేయించారనడం నా ఆనంద కారణం. శ్రీకృష్ణదేవరాయ సమాఖ్యావారు కళాబంధు తిక్కవరపు సుబ్బరామిరెడ్డి సమక్షంలో 'గానకోకిల' బిరుదు ప్రదానం చేసారు. 'మధుర గాయకుడు' యని కీర్తించారు.

బెంగుళూరు నగరములో ఉంటూ – ఇటు తెలుగు అటు కన్నడ ప్రజల అభిమానమును సంపాదిస్తున్న లక్ష్మీ వేంకటేశ్వర వరప్రసాదరావును 'ఉభయ భాషాగాన ప్రవీణగా చిరకీర్తినొందుతూ మరొక 60 సంవత్సరాల షష్ట్యబ్దిని జరుపుకోవాలని లక్ష్మీ వేంకట వరప్రదరాయుణ్ణి అభినందిస్తున్నాం.

---

**(10వ పేజీ తరువాయి)**

వర్షం కురిస్తే భూమిపై ఉన్న సమస్త జీవరాశులు లబ్ధి పొందుతాయి. వర్షం కురిస్తే రైతులకు సస్యశ్యామలమైన పంటలు పండుతాయి. కరువనేది ఉండదు. అప్పుడు అందరూ సంతోషంగా ఉంటారు. వర్షం లేకుంటే ప్రాణకోటి అంతా దుర్భర పరిస్థితిని ఎదుర్కోవలసి వస్తుందని పైకవితలో పేర్కొన్నారు. 'ఫైలు దాని కమామీషు' అనే కవితలో

'ఫైలు కదలాలంటే ఫెళ్ళున రూకలు చెల్లించుకుంటే కాని కదలనంటాయ్!
ఫైలు కదలాలంటే ఫైలున్నవారికి పైసలున్నవారికి మాత్రమే కదులుతాయ్!!
ఫైలు కదలాలంటే ఫైనల్ కాలేదు అది లేదు ఇది లేదని వంకలెన్నో పెట్టిస్తారు
ఫైలు కదలాలంటే పనులన్నీ మానుకొని వారి చుట్టూ ప్రదక్షిణలిచ్చుకొంటే!–
ఫైలు కదులుతుందపుడు ఫైనల్‌గా పైసల పట్టాల మీద...'

ఒక చిన్న ఫైలు కదలాలంటే ఎంతో కొంత పైకం దక్షిణగా చెల్లించుకుంటే అది కదులుతుందని లేకుంటే "ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న విధంగా ఉంటుందని కవి తెలిపారు. నేటికాలంలో ఏ చిన్నపని చేసుకోవాలన్నా లంచం తప్పక ఇచ్చుకోవలసిందేనని పైకవితలో తెలియజేశారు. లంచం ఇవ్వడం తప్పు (10వ పేజీ తరువాయి) అని లంచం అనే దురలవాటును మానవులలో రూపుమాపాలని లంచరహిత సమాజ ఏర్పాటుకు మనమందరం నడుంబిగించాలని కవి కోరుకుంటున్నారు. 'తల్లిదండ్రులు' అను కవితలో–

'చూడాలి తల్లిదండ్రుల ప్రత్యక్ష పరమదైవపు అవతారాలుగా–
సంపాదించవచ్చు నీవేమైనా! ఎన్నైనా! ఎపుడైనా! ఇపుడైనా–
కాని కోల్పోయిన తల్లిదండ్రుల జన్మనిచ్చిన జననీ జనకులకు మాత్రం –
నీవేమిచ్చినా ఋణం తీర్చుకోలేని అపురూప వరాలు అవతారాలు వారు'

తల్లిదండ్రులు దైవ స్వరూపాలు. తల్లిదండ్రులను ఆరాధిస్తే దేవదేవుణ్ణి ఆరాధించినట్లే. జీవితంలో ఎన్నో ఆస్తిపాస్తులను సంపాదించవచ్చు, ఎంతో ఉన్నతస్థాయికి ఎదగవచ్చు, కానీ నీకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల ఋణం మాత్రం ఎన్నటికీ తీర్చుకోలేరని కాబట్టి వారిని గౌరవించి వారి ఆశీస్సులను ప్రతీ ఒక్కరూ అందుకోవాలని అంటున్నారు. ఎ.వి.యస్.రాజుగారు 'చావు వేదాంతం' అనే కవితలో

**"చావు చావు కావు చావులేక ఉండలేవు! ప్రతిజీవి చావుకు బందీకావలసినవాడే–**
**లేనివాడు ఉన్నవాడు 'నా' అన్నవారు ఎన్నడూ**
**ఎవరు ఎంత అడ్డినా ఆగనిది చావు!!**
**గావు కేకలెన్ని పెట్టినా పట్టుకొని ఆపగలవారు లేరని తెలిసియు!–**
**చచ్చిన పీనుగు చుట్టూ చావబోయే పీనుగులు ఏడుస్తున్నాయ్'**

పుట్టిన ప్రతీ జీవి మరణించక తప్పదు. 'పుట్టినవాడు గిట్టక తప్పదు – గిట్టినవాడు పుట్టక తప్పదు' అన్నట్లు చావు అనేది ప్రతి ప్రాణికి తప్పక ఉంటుంది. ఎంత డబ్బున్నా, ఎన్ని గావు కేకలు పెట్టినా ప్రతీ జీవికి చావు తప్పదు. ఎవరైనా చనిపోయినపుడు ఆ వ్యక్తి చుట్టూ కూర్చొని ఏడుస్తూ ఉంటారు. అయ్యో మంచి వ్యక్తి పోయాడే అని తలంచుకుంటూ ఏడుస్తారు. కాని వారు మనం కూడా ఏదో ఒక రోజున తప్పక చావవలసిందేనని ఆలోచించరు అని అంటున్నారు. బుద్బుద ప్రాయమైన ఈ జీవితంలో ఎన్నో మంచి పనులు చేసి జన్మసార్థకం చేసుకోవాలని ఆయన కవిత కోరుకుంటున్నది. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా కవితలు ఉన్నాయి. కొన్నింటిని మాత్రమే ఈ వ్యాసంలో రచయిత స్పృశించారు.



(ఒక పారిశ్రామిక రచయిత రచనలపై ఓ పరిశోధనాత్మక రచయిత విన్యాసాన్ని తెలియచేయడమే ఈ వ్యాస ఉద్దేశం.)

కె. బాలసుబ్రహ్మణ్యం, తిరుపతి

# అన్య రాష్ట్ర, దేశ, ప్రదేశాల్లో నున్న ఆంధ్రులు ప్రవాసాంధ్రులా! ఉదయమూ, సాయం సమయంలో భుజించేది అల్పాహారమా?



**ప్రవాసాంధ్రుడూ - అల్పాహారం అంటున్నపుడు - చిరాకు ఎంతో కోపం కలుగుతుంటుంది.**

## ఎందరికి చెప్పి ఎందరివాణి బాణీని మార్చగలను?

**వివరము చెప్పకు సిరిపాప -**
**యెవ్వారం మారునె సిరిపాప**

**ఆ**కాశంలో వెళ్ళే పాలపిట్ట ద్వారా చెబుదామంటే అదికొంత దూరమే వెడుతుంది! ఆకాశంలో ఆఘమేఘాలతో వెళ్ళే మేఘాలకు చెబుదామంటే- అవి నిలకడలేనివి యెక్కడ ఏ గాలికి స్పందించి భువిపై భోళ్ళున పడతాయో తెలియదు. గాలికి చెబుదామంటే అదెక్కడ ధూళినిరేపి అలసిపోతుందో అంతకన్నా తెలియదు.

ఇరవై వర్షాల ఆరునెలలు ప్రాయంతో శరశ్చంద్రికా రుమసుమలు గుభాళింపులు వెదజల్లిన 'ప్రముఖాంధ్ర' పత్రిక నాకు ధరావళిలో అధరములు పండించిన శక్తిగలది కాబట్టే- ఇప్పుడే ఇక్కడే ఈ సంచికలోనే చెప్పాలని చెబుతున్నా.

**ప్రవాసాంధ్రులేంవిటండీ** మన చాదస్తము చెట్టు క్రింద పెట్టా! మా బామ్మ బాణీ పుణికి పుచ్చుకుని రెండు వాక్యాల్లో రిమ్మతిరిగేట్టు చెబితే సొంపు ఉండదు కాబట్టి :

ప్రవాసం అనేది ఏ గోలా యెరుగని ఏ గుహల్లోనో రహస్యాతి రహస్యంగా బ్రతికే మనుష్యులనేమాట! మనమలా కాదే! పంచెకట్టుకుని బిళ్ళగోచీ పెట్టుకుని లాల్చీ, చొక్కా వేసుకుని భుజంపై పైకండువా పరచుకుని అచ్చ తెలుగులో శిష్టంగా మనకంటే గొప్పగా తెలుగునుచ్చరించేవారిని ప్రవాసులమంటామా? తెలుగులోని యాభై ఆరు అక్షఋాలను పలకడానికి అరవైనిమిషాల సమయం తీసుకునే మనం వారిని ప్రవాసులనడం భాష వొప్పదు; భాషా ఘోష కలిగిన నేనూ వొప్పను.

దటీజ్ నాన్సెన్సు - అంటాను- అంటే సెన్సు కాదనే నా మనం నెమ్మనంగా చెబుతుంది.

అందుకేనేమో గురజాడవారి గిరీశం ఏ కొద్దిమందిని చూచి అన్నాడో! మన వారొట్టి వెధవాలోయ్- అన్నాడు. దీనికి ప్రక్కింటి వాడు- అదేం తప్పు మాట కాదురా! 'వె' అంటే వెదురు కర్రతో 'ద' అంటే దవడమీద 'వా' అంటే వాయించు. అను అర్థంలో అన్నాడు. ఓహో వెదవాయ్‌లంత తేలికపదమా అనుకున్నాను.

తెలుగు భాష ఉంది చూసారూ! అదే ఆంధ్ర భాషలో పద- అర్థాలు, పదార్థాలన వచ్చునేమో- ఒకే పదానికి రెండు లేదా 'మెండు' అర్థాలుంటాయ్.

అర్థం అంటే భావం- ఆ 'అర్థము' అంటే ధనమూ అని కూడా చెప్పుకోవచ్చు. ఇంగ్లీషు భాష కూడా తీసిపోలేదు. 'సన్' అనగానే SUN సన్ అయితే కుమారుడు, SON అయితే 'సూర్యుడు అనే అర్థం ఉంది. మనది అర్థంగారిడీ, వారిది 'శబ్దం' గారిడీ. తెలుగు- అనే పదం ఉందనుకో అక్షరములు రెండూ తిరిగితే 'తెగులు' అవుతుంది.

అల్పాహారం ఉదయం సమయానైతే ఆంగ్లంలో బ్రేక్‌ఫాస్టు BREAK FAST, సాయం సమయం అయితే హైటీ HIGH TEA LOW TEA 'లో-టీ' అనుకోకు సుమీ. మన తెలుగుకు వచ్చేసరికి 'అల్పాహారం' అంటున్నారు. ఆహారాన్ని 'అల్పాహారం' అనడం ఏంవిటండీ పిండాకూడు పదం. 'ఉపాహారం' అనలేరు! లేదంటే ఇంగ్లీషులో 'టిఫిన్' అని చెప్పి చావొచ్చుగా అన్నాడు మా మామయ్య. సరే! లేవయ్యా - ఏదో తిని చద్దాం' అన్నాడు మా పొరుగాయన. పెళ్ళిలో చావుమాటలంటే యివే! అందుకే కదా తాతగారూ **'పె.చా'** అంటారు మీరు అంది మనుమరాలు.


వశీకరణ కవచం

ధర రూ. 1000/- మాత్రమే Vasikarna Kavacham



ఇంట్లో పిల్లలు మీ మాట వినడంలేదు. మాటకు మాట సమాధానం ఇస్తున్నారు. తల్లితండ్రులంటే భయభక్తులు వుండటంలేదు. ఏం చేయాలి? భార్య భర్తమాట వినదు, భర్త భార్య మాట వినడు.. ఏం చేయాలి? ప్రేమికుల్లో ఒకరిమాటకు మరొకరు విలువ ఇవ్వడంలేదు.. ఏంచేయాలి? ఆఫీసులో మీ పై అధికారి మీ సహనాన్ని పరీక్షిస్తున్నారు. వారి మెప్పు పొందాలంటే ఏం చేయాలి. డబ్బు తీసుకున్న బాకీదార్లు అనుకున్న సమయానికి తిరిగి చెల్లించడం లేదు.. ఏం చేయాలి? విద్యార్థులకు చదివినది గుర్తుండటంలేదు.. ఏం చేయాలి? అవివాహితులకు వివాహయోగం త్వరగా కలగటంలేదు.. ఏం చేయాలి? వీటన్నిటికీ ఒకే సమాధానం వశీకరణ కవచ ధారణ. - చల్లా జయదేవానంద శాస్త్రి

పై పవిత్ర సామగ్రి కావల్సినవారు మాకు ఫోన్ చేసి మీ అడ్రస్ తెలియజేస్తే, పూజ చేసి, పోస్టల్ ఖర్చులు మేమే భరించి వి.పి.పోస్ట్ ద్వారా పంపగలం. మీరు పోస్ట్ మ్యాన్‌కు పైన తెలిపిన అమౌంట్ మాత్రం కట్టి ప్యాకెట్ తీసుకోవచ్చు.

Estd. 1975 PAVITHRA SAAMAGRI PARISODHANA NILAYAM BAKTHITODAY

: 09840259871, 04424837505

BAKTHITODAY PAVITHRA SAAMAGRI PARISODHANA NILAYAM
Balabharathi Nilayam, Post Box No. 2645, New No. 49
Rangarajapuram Main Road, Kodambakkam, Chennai - 600024
www.bakthitoday.blogspot.com ; www.indiamart.com/bakthitoday-pavithra



*Compliments from*

**Sri Krishna Bhat**

*When you come to*
*Holy Pilgrimage Centre Tirupati & Tirumala*

**WOOD SIDE ANNEXE**
Opp. to Govindarajulu Temple, 20. E.car Street, Tirupathi.

**WOODSIDE**
Ring Road, Tirumala. Ph : 517504

**HOTEL WOODSIDE**
E.Car Street, Tirupathi. Ph : 2284464


## కీర్తిశేషులైన తెలుగువారికి 'భారతరత్న' బిరుదు ప్రదానం చేయాలనుకున్నపుడు-

**జాతికి కీర్తి తెచ్చి, సర్వస్వమూ దేశానికి అర్పణంచేసిన-**

1. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారి కివ్వాలి!
2. ఆంధ్ర రాష్ట్రం కోసం అసువులర్పించి భాషా రాష్ట్ర కారకుడైన అమరజీవి పొట్టిశ్రీరాములు గారికివ్వాలి!
3. దక్షిణాదికే గాకుండా యావత్తెలుగు జాతీకీ- భారత ప్రధానిగా ఖండాంతర ఖ్యాతి తెచ్చిన పి.వి. నరసింహారావుగారికి ప్రదానం చేయాలి!

పార్లమెంటు భవనంలోనూ ఇరు రాష్ట్ర అసెంబ్లీ ముఖ ప్రవేశమందుగానీ, సభా కార్యక్రమాలు జరిగే హాలుల్లో గానీ వీరి చిత్రములు గానీ, శిల్ప విగ్రహములు గానీ నెలకొల్పాలి. పధకాలకు వీరి పేరులనే పెట్టాలి! బుద్ధి మంతులైన రాష్ట్రపాలకులు ఆలోచించి ఆచరిస్తారని నా చిన్ని మనసు ఆశ!

**ఎందరో మహానుభావులున్నారు! వీరందరి తరువాతనే - ఎవరైనా**



# శ్రీ భగవద్గీతా మకరందం!



శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు

87

## పదునైదవ అధ్యాయము - పురుషోత్తమప్రాప్తియోగము

**1. ఊర్ధ్వమూలమధశ్శాఖ మశ్వత్థం ప్రాహురవ్యయమ్**
**ఛన్దాంసి యస్య పర్ణాని యస్తం వేద స వేదవిత్**

**వ్యాఖ్య:-** ఈ సంసార మొక వృక్షముగా పోల్చిచెప్పబడినది. అయితే అది అన్ని వృక్షములవలె వేళ్ళుక్రిందను, కొమ్మలు పైనను గలది కాదు. కేవలము తద్విరుద్ధముగ నున్నట్టిది. వేళ్ళుపైనను, కొమ్మలు క్రిందను గలిగియున్నది. ఇట్టి వైపరీత్యమున కీ క్రింది కారణములు చెప్పవచ్చును.

(1) పరమాత్మనుండియే అవ్యక్త మహదహంకారాదులు, సమస్తజగత్తు ఆవిర్భవించి యుండుట వలన ఊర్ధ్వమున వెలయుచున్న ఆ పరమాత్మయే క్రిందనున్న ఈ జగత్తునకు కారణభూతుడని నిరూపించుటకుగాను పైన మూలము,. క్రింద శాఖలు గలిగియున్నట్లు ఈ బ్రహ్మాండ వృక్షము చిత్రించబడియుండవచ్చును.

(2) లేక, మాయాకార్య మేలాగున అంతయు తలక్రిందు వ్యవహారముగ నుండునో ఆ రీతిగనే ఈ సంసారవృక్షము వర్తించుచున్నది. మంచిని చెడ్డగను, చెడ్డను మంచిగను, లేనిదానిని ఉన్నట్లును, ఉన్నదానిని లేనట్లును, తోపింపజేయునది యగుటచే నీటియందు ప్రతిబింబింపడిన వృక్షమువలె ఈ సంసారవృక్షము తలక్రిందుగ వర్ణింబడినది.

(3) వృక్షము బాటప్రక్కననున్నపుడు దానివలన యాత్రికుల కవరోధముండదు. కాని గాలికి విరిగి తలక్రిందుగ బాటపైబడినచో అపుడు కొమ్మలు క్రిందను, వేళ్ళు పైనను ఉండును. అత్తని ఆ వృక్షమువలను పాంథుల కవరోధము కలుగును. అలాగుననే ఆ సంసారవృక్షము బ్రహ్మమార్గమున పయనించువారికి ప్రబలములగు అవరోధములను కల్పించుచుండుటవలన అది తలక్రిందులుగ వర్ణింపబడియుండ వచ్చును.

'అశ్వత్థమ్'- 'శ్వః' అనగా రేపు, 'నస్థః'- ఉండనిది - 'అశ్వత్థః' - అశ్వత్థము. అనగా రేపు ఉండునోలేదో సందేహముతో గూడినదే ఈ సంసారవృక్షము. నశ్వరమైనదని భావము. క్షణికములగు దేహములు, క్షణికములగు పదార్థములు గలిగి నాశవంతమై, వికారయుక్తమై యున్నదియగుటచే 'అశ్వత్థమ్' అనుపేరు దీనికి తగియే యున్నది. అయితే 'అవ్యయమ్' - నాశరహితమైనది- అని యిచట చెప్పబడిన దానికర్థము ప్రవాహరూపమున నిత్యమైనదిగా తోచునదియేగాని శాశ్వతమనికాదు. మఱియు ఆత్మజ్ఞానము పొందనంతవఱకును ఈ జనన మరణములు జీవుని అంటిపెట్టుకొనియే యుండుట వలనను, జ్ఞానప్రాప్తిపర్యంతము నిలుకడగలిగి యుండుటవలనను, అజ్ఞానులకు చిరకాలము జన్మజరాది దుఃఖములు కలుగజేయుచు నుండుటవలనను ఈ సంసారవృక్షము శాశ్వతమని చెప్పబడినదేకాని, అత్యంతిక నిత్యత్వము దానికిలేదు. అట్లుకాకున్నచో మఱు శ్లోకముననే 'అసంగ' శస్త్రముచే ఈ వృక్షమును ఛేదించివేయువలెనని భగవాను డేల చెప్పుదురు?

'యస్తం వేద స వేదవిత్' - ఈ సంసారస్థితియొక్క రహస్యమును తెలిసికొనినచో, వేదములయొక్క సారమెఱింగినట్లేయని చెప్పబడినది. ప్రతిబింబరూపమైన ఈ జగత్తునకు మూలాధారము బింబభూతమగు పరమాత్మయేయని వేదము లుద్ఘోషించు చున్నవి. కావున పరమాత్మనుండియే ఈ జగత్తు విస్తరించినదని యెఱుంగువాడు, అట్టి బ్రహ్మబీజమునుండియే జగద్వృక్ష మావిర్భవించినదని తెలిసికొనువాడు వేదార్థమును చక్కగ నెఱింగినవాడే యగును.

**2. అధశ్చోర్ధ్వం ప్రసృతాస్తస్యశాఖా గుణప్రవృద్ధా విషయప్రవాలాః**
**అధశ్చ మూలాన్యనుసన్తతాని కర్మానుబన్ధీని మనుష్యలోకే.**

**వ్యాఖ్య:-** ఈ సంసార వృక్షము స్వల్పమైనదికాదు. అతివిశాలమైనది. అనాది కాలమునుండి కోట్లకొలది జన్మలనుండి బాగుగ దృఢపడుచువచ్చి, వేళ్ళు తన్నుకొని శాఖోపశాఖలుగ విస్తరించియున్నది. కర్మవాసనలే దీని వేళ్ళు. సత్వర్జస్తమో గుణము లచే దీని శాఖలు బలపడుచున్నవి. శబ్దాది విషయములయొక్క సేవనముచే దీని చిగుళ్లు వృద్ధియగుచున్నవి. దీనిని బట్టి త్రిగుణ రాహిత్యముచే శాఖలు, విషయవిరక్తిచేత చిగుళ్ళు, వాసనారాహిత్యముచేత వేళ్ళు, ఈ సంసారవృక్షమునకు తప్పక నిర్మూలిత ములు కాగలవని స్పష్టమగుచున్నది. చెట్టునకు ముఖ్యాధారము మూలమే అయినట్లు ఆ సంసారవృక్షమునకు కర్మవాసనలే మూలము. కావున విజ్ఞుడు వైరాగ్యవిచారణాదు లచే ప్రయత్నపూర్వకముగ ఆ వాసనలను తొలగించివేసికొని సంసారబంధవిముక్తుడు కావలయును. అట్లుకాకుండా, రాగద్వేషాదులచే ఆ వాసనలను ఇంకను బలపఱచుచు పోయినచో సంసారదుఃఖ మెన్నటికినీ జీవుని వదలనేరదు.

**3. న రూపమస్యేహ తథోపలభ్యతే నాన్తో న చాదిర్న చ సమ్ప్రతిష్ఠా**
**అశ్వత్థమేనం సువిరూఢమూల మసఙ్గశస్త్రేణ దృఢేన ఛిత్వా.**

**4. తతః పదం తత్పరిమార్గితవ్యం యస్మిన్ గతా న నివర్తన్తి భూయః**
**తమేవ చాద్యం పురుషం ప్రపద్యే యతః ప్రవృత్తిః ప్రసృతా పురాణీ.**

**వ్యాఖ్య :-** క్రిందటి శ్లోకములందు వర్ణింపబడినలాగు (ఊర్ధ్వమూలముగ, అథః శాఖగ - ఇత్యాదిరూపముగ) ఈ సంసారవృక్ష మేల కనుపించుటలేదు? సంసారాసక్తి గల అజ్ఞానుల కట్టిరూపము తెలియబడదు. దాని ఆద్యంతమధ్యములు కూడ తెలియబడవు. ఏలయనగా వారు దానిలో మునిగియుండి సత్యమును తెలిసికొన జాలకున్నారు. (చీకటిలోనున్నవారికి వస్తువులు గోచరింపనట్లు). ప్రకాశమునందు వస్తువులు తెలియునట్లు, వైరాగ్యము, ముముక్షుత్వము, ఆత్మజ్ఞానము కలవారికి దాని స్వరూపము గోచరింపగలదు.

ఈ సంసారవృక్షము అనాదికాలమునుండి వర్తించుచు అతి విశాలముగ, శాఖోపశాఖలుగ వ్యాపించి, బాగుగ వేళ్ళుతన్నుకొని యున్నది. కనుకనే దాని వేళ్ళను గూర్చి వర్ణించునపుడు భగవానుడు 'విరూఢమూలమ్' అనిగాని చెప్పక 'సువిరూఢమూలమ్' అని చెప్పుటకు కారణము. దానివేళ్ళు చాలగట్టిగ పాతుకొనిపోయినవని భావము. అయితే అంతమాత్రముచేత దిగులునొందవలసిన పనిలేదు. చెట్టు యెంతగొప్పదైనను బలమైన ఆయుధముచే నేలమట్టము కాగలదు. అట్లే ఈ సంసార వృక్షమును ఛేదించుటకు భగవానుడు చక్కని ఆయుధమును సూచించిరి. అదియే అసంగము. ప్రాపంచిక పదార్థములందు అభిమానము, ఆసక్తి గలిగియుండుటయే సంగము. అది లేకుండుటయే అసంగము. వైరాగ్యమని భావము. అయితే మందమంద వైరాగ్యభావములచేత ఈ గొప్ప సంసారవృక్షచ్ఛేదనము సాధ్యపడదు. తీవ్రతర విరక్తి పరిపూర్ణ అసంగము ఆవశ్యకమైయున్నది. కనుకనే 'ధృఢేన' అను పదమును భగవానుడు ప్రయోగించిరి. ఒక పెద్ద 'ఫ్యాక్టరీ'లో మూలచక్రమునకు గల 'బెల్టు' తెగినచో అన్ని యంత్రములునూ ఎట్లాగిపోవునో, అట్లే ఈ సంసార రూప బృహద్యంత్రాంగమంతయు సంగరాహిత్యము (అసంగము)చే స్తబ్ధమైపోవును. మహనీయులీప్రపంచమున నున్నపటికినికి ఇట్టి అసంగభావమే గలిగియుండి సంసారబాధలెవ్వియు లేకయుందురు. అయితే ఈ అసంగము బాహ్యముననేగాక, అభ్యంతర సంకల్పములందును గలిగియుండవలెను. అపుడే ఆ అసంగము పరిపూర్ణము కాగలదు.

*(తరువాయి వచ్చే సంచికలో)*